జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
బుధవారం, జనవరి 14, 2026 పేజీలు: 6





# వేగం కన్నా ప్రాణం ముఖ్యం!

-ట్రాఫిక్ నియమాలను బాధ్యతతో పాటించాలి
-జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్





నాగర్ కర్నూల్ : జనవరి 13ప్రజా జ్యోతి

ఎరైవ్ అవేల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ అంటే కేవలం ట్రాఫిక్ నియమాలను భయం వలన కాకుండా బాధ్యతా యుతంగా పాస్టించాలన్నారు.ఒక యాక్సిడెంట్ జరిగినప్పుడు ఆ సంఘటన జీవితం మొత్తం మరచిపోలేము,ఆ రోడ్ యాక్సిడెంట్ క్షణంలో జరుగుతుంది కానీ దాని ప్రభావం కుటుంబంపై జీవితకాలం ఉండిపోతుందని,యాక్సిడెంట్లకు ముఖ్య కారణాలు అతివేగం,తాగి వాహనం నడపడం,హెల్మెట్,సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం, మొబైల్ లో మాట్లాడుతూ వాహనం నడపడం,

-మిగతా 2లో..

## ఉపాధి హామీ పనులపై
# కలెక్టర్ సమీక్ష

- పెండింగ్ ప్రతిపాదనలు గడువులోగా పంపాలి
- కూలీల భాగస్వామ్యం పెంచాలని ఆదేశం




2 లో

## రంగుల హరివిల్లు రత్నగిరి
# ముగ్గుల పోటీలు

-సందర్శించి అభినందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు
-అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు
-కులమతాలకు అతీతంగా పాల్గొన్న 300 మంది మహిళలు
-విజేతలకు భారీ నగదు బహుమతులు అందజేసిన జూపల్లి అరుణ్

2 లో



# అలంపూర్‌కు రూ. 45కోట్లు కేటాయింపు

## మంజూరు చేయించిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్





అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 13: అలంపూర్ నియోజకవర్గ మున్సిపాలిటీలకు 45 కోట్లు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ తీసుకొచ్చారు.

ఐజ మున్సిపాలిటీకి 20 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపు.మీడియా సమావేశంలో వెల్లడించిన మాస్టర్ షేక్షావలి ఆచారి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఎ.సంపత్ కుమార్ ఆదేశానుసారం రాబోవు మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తల చేత సన్నాహక సమావేశాన్ని ఐజ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో సమావేశం చేయడం జరిగింది. ఏర్పాటు చేసిన

-మిగతా 2లో..

# ఉపాధి హామీ పనులపై కలెక్టర్ సమీక్ష

మహబూబ్‌నగర్, జనవరి 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల ప్రతిపాదనలను గడువులోగా తప్పనిసరిగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ స్థాయిలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన వీఓ మహిళా సమాఖ్య భవనాలు, మండల మహిళా సమాఖ్య భవనాలు, గోదాములు, అంగన్‌వాడీ మరుగుదొడ్లు, పాఠశాలల మరుగుదొడ్లు, పాఠశాలల చుట్టూ కాంపౌండ్ గోడలు, నర్సరీల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలపై సమీక్షించారు. అన్ని మండలాల్లో పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని సోమవారం నాటికి సమర్పించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. అవసరమైన చోట గ్రామాల్లో భూమిని గుర్తించి ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి ఆమోదానికి పంపాలని సూచించారు.

జిల్లాలో ఉపాధి హామీ కూలీల భాగస్వామ్యం తక్కువగా ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామంలో కనీసం 50 నుంచి 100 మంది కూలీలను పనుల్లో భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు ఫీల్డ్ అసిస్టెంట్లతో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి కూలీల సమీకరణను మెరుగుపరచాలని సూచించారు. కూలీల సంఖ్య పెరిగితే మెటీరియల్ ఎంటైటిల్‌మెంట్ పెరిగి అధిక వ్యయం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని 420 గ్రామ పంచాయతీల్లో కేవలం 120 గ్రామ పంచాయతీల్లో మాత్రమే నర్సరీల కోసం మట్టిసేకరణ ప్రారంభమైందని పేర్కొంటూ, మిగిలిన అన్ని గ్రామ పంచాయతీల్లో వెంటనే నర్సరీ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పండుగల సందర్భంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించాలని మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులను ఆదేశించారు. వీధుల శుభ్రత, డ్రెయిన్ల మట్టితీత, అవసరం లేని పొదల తొలగింపు, దెబ్బతిన్న వీధి దీపాల మార్పు వంటి పనులను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకులను నెలకు కనీసం మూడు సార్లు శుభ్రం చేయాలని తెలిపారు.

జనవరి 19 నుంచి ఐదు రోజుల పాటు నిర్వహించనున్న సర్పంచ్ శిక్షణ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య వాహనాలు, చెత్త వేరు చేసే షెడ్ల పనితీరును పరిశీలించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఆస్తి పన్ను వసూళ్లు కేవలం 49 శాతం మాత్రమే ఉన్నాయని పేర్కొంటూ, పన్ను వసూళ్లను వేగవంతం చేసి 100 శాతం లక్ష్యంగా పనిచేయాలని గ్రామ పంచాయతీ అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జెడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి, డీఆర్‌డీఓ నరసింహులు, ఇన్‌చార్జ్ గృహ నిర్మాణ శాఖ పీడీ వేణుగోపాల్, ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్‌కు రూ. 45కోట్లు కేటాయింపు

గడచిన పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి స్వంత లాభాలకి పట్టం కట్టారని విమర్శించారు. ఐజ మున్సిపాలిటీలో గత పదేళ్లుగా జరగని అభివృద్ధిని ఎండగడుతూ నేడు సంపత్ కుమార్ అలంపూర్ నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలకు 45 కోట్లను తీసుకురావడమే కాకుండా ఐజకు ముందుగా 15 కోట్లు మరియు అదనంగా మరో 5 కోట్లను కేటాయిస్తూ మొత్తం 20 కోట్ల రూపాయల బడ్జెట్ను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.గడిచిన 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఐజ మున్సిపాలిటీ ఎంతో నష్టపోయింది ఈ నష్టాన్ని సరిదిద్దుకోవాలంటే రాబోవు మున్సిపాలిటీ ఎన్నికల్లో ఐజ మునిసిపాలిటిపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆర్ శ్రీధర్,ప్రకాష్ గౌడ్,జనార్దన్ రెడ్డి,రాముడు,మద్దిలేటిమధు కుమార్ మాట్లాడుతూ,అలంపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీలను గెలిపించి నష్టపోయామని మన ఐజ పట్టణం అభివృద్ధి జరగాలంటే ఈ ఎన్నికల్లో ఐజ మునిసిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, మాజీ కౌన్సిలర్లు గిత్తల దేవరాజు,ఐజ మాజీ సింగల్ విండో సంకాపురం రాముడు,రాణమ్మ,రాజు నారాయణ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సులోచనమ్మ,అధికార ప్రతినిధి మైనర్ బాబు,బసవరాజు, దేవేంద్ర,పాండురంగ తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రంగుల హరివిల్లు రత్నగిరి ముగ్గుల పోటీలు



కొల్లాపూర్ జనవరి 13 ప్రజా జ్యోతి

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజా గారి బంగ్లా ముందర నిర్వహించిన ముగ్గుల పోటీలకు అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు ముగ్గులను తిలకిస్తున్న ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ,యువ నాయకులు జూపల్లి అరుణ్. ముగ్గుల పోటీలకు పట్టణ పరిధిలో ఉన్న మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రకరకాల ముగ్గులను రాజా గారి బంగ్లా ముందు అలంకరించిన రంగురంగుల ముగ్గులు. ముగ్గుల పోటీలో పాల్గొనడానికి రెండు రోజుల్లోనే 110 మంది మహిళలు రిజిస్ట్రేషన్ చేసుకోగా సహాయకులతో కలిపి సుమారు 300 మంది ఈ పోటీల్లో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు

పోటీలు కేవలం ఒక వర్గానికి పరిమితం కాకుండా కులమతాలకు అతీతంగా ముస్లిం మహిళలు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటిచెప్పేలా ముగ్గులు వేయడం అందరినీ ఆకట్టుకుంది. ఉదయం 10:30 నుండి 12:30 వరకు జరిగిన పోటీల్లో మహిళలు రంగురంగుల ముగ్గులతో సామాజిక అంశాలపై చైతన్యాన్ని కల్పించారు

పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహకంగా రూ.1000 నగదు. షీల్డ్‌ను అందజేసి ఫౌండేషన్ తన ఉదారతను చాటుకుంది, ప్రధాన విజేతలకు భారీ నగదు పురస్కారాలను అందజేశారు ట్రస్ట్ అధినేత జూపల్లి అరుణ్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ప్రథమ బహుమతి గుగ్గిల వసంత (రూ. 30,116/-)ద్వితీయ బహుమతి అన్నలదాసి శ్రీలత (రూ. 20,116/-) తృతీయ బహుమతి బత్తుల అరుణ జ్యోతి (రూ. 15,116/-)నాల్గవ బహుమతి: బిట్ల రాణి (రూ. 10,116/-)ఐదవ బహుమతి: రంగినేని సౌమ్య (రూ. 5,116/

అనంతరం జూపల్లి అరుణ్ మాట్లాడుతూ. మహిళల్లో దాగి ఉన్నసృజనాత్మకతను వెలికితీయడమే రత్నగిరి ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి ఏటా ఈ పోటీలను నిర్వహిస్తామని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజల ముందుకు వస్తామని ట్రస్ట్ అధినేత జూపల్లి అరుణ్ హామీఇచ్చారు.కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా శైలజ, విజయ, శశికళ మరియు ఫౌండేషన్ ప్రతినిధులు ప్రస్తుత మరియు మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు యువకులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## వేగం కన్నా ప్రాణం ముఖ్యం!

ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం ఈ చిన్న చిన్న తప్పులే ఒక పెద్ద ప్రమాదాలుగా మారుతాయని, హెల్మెట్,సీట్ బెల్ట్ కష్టం అనిపించొచ్చు కానీ అది మన జీవితాన్ని కాపాడుతుందని,అలాగే ఒక రోడ్ యాక్సిడెంట్ వల్ల ఒక వ్యక్తి చనిపోతే ఆ వ్యక్తి కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని ఆ వ్యక్తి లేని బాధలను కుటుంబానికి ఎవరు తీర్చే లేరని తెలిపారు.రోడ్ సేఫ్టీ అంటే పోలీసుల బాధ్యత మాత్రమే కాదని అందరి బాధ్యతని,తల్లిదండ్రులు తమ పిల్లలకు రోడ్ సేఫ్టీ గురించి నేర్పించాలనిఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత బాధపడడం కాదు యాక్సిడెంట్ జరగకుండా చూసుకోవాలని, మనందరం బాధ్యతాయుతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి ఎన్.వెంకటేశ్వర్లు,ఆర్టీసీ డిపో మేనేజర్ యాదయ్య,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, గాయత్రి హాస్పిటల్ ఆర్థోపెడిక్ ఇమ్రాన్,డీఎస్పీ బుర్రి శ్రీనివాస్,సిఐలు కనకయ్య,ఉపేందర్ రావ్,అశోక్ రెడ్డి,ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయంలో వైభవంగా గోదాదేవి కల్యాణం




**నాగర్ కర్నూల్: జనవరి 13 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓంనగర్ కాలనీ లోని పబ్బతి హనుమాన్ ఆలయంలో ధనుర్మాసం పూజలలో భాగంగా మంగళవారం గోదాదేవి కళ్యాణాన్ని వేదమూర్తులైన బ్రాహ్మణులచే వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు మాడభూషి అజయ్ కుమార్ శర్మతెలిపారు.కల్యాణంలో విశ్వక్ సేన,ఆరాధన,వాసుదేవపుణ్యావచనం,మధుపర్కం,కన్యాదానం, మంగళాష్టకం,జిలకర బెల్లం,సంకల్ప పఠనం,మాంగల్య ధారణ,తలంబ్రాలు,వేద ఆశీర్వచనం వేదమంత్రచరణలమధ్య నిర్వహించారు.పాల్గొన్న దంపతులకు శీఘ్ర కళ్యాణం,కోరిన కోరికలు గోదామాత ఆశీర్వాదంతో నెరవేరుతాయిన్నారు.

కళ్యాణం లోపాల్గొన్న భక్తులందరికీ రాఘవేంద్ర కాలనీకి చెందిన కోలాటం మహిళా సభ్యులు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కందాడై శ్రీనివాస ఆచార్యులు, తిరుమల కిరణ్,వంగిపురం శ్రావణ్,చక్రవర్తి,గోపాలచార్యులు,శ్రీనివాసచార్యులు,విజయ, రాఘవాచార్యులు,సాయికీర్తన,సత్యలక్ష్మి,నంద కిషోర్,శరత్ కుమార్,రాఘవేంద్ర కాలనీవాసులు, కోలాటం మహిళా సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## వీధి లైట్లు ఏర్పాటు

**చిన్నంబావి, జనవరి 13 (ప్రజాజ్యోతి)**



సంక్రాంతి పండగ పురస్కరించుకుని చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామంలో ప్రజల ఆకాంక్ష మేరకు నూతన సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి ఆదేశాల మేరకు వీధిలైట్ల ఏర్పాటు మరియు సైడ్ డ్రైనేజీలకు మైనర్ మరమ్మతులు చేపట్టారు.గ్రామంలోని పలు వీధుల్లో లైట్లు లేక చీకటి నెలకొనడంతో పాటు, కొన్ని వార్డుల్లో సైడ్ డ్రైనేజీలు మురుగునీటితో నిండిపోవడంతో దుర్వాసన వస్తోందని గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సర్పంచ్ తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేయించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ శోభ గారి సమక్షంలో పలు వార్డుల్లో కొత్త వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో పాటు డ్రైనేజీలకు మైనర్ రిపేర్లు చేపట్టారు. దీంతో గ్రామంలో పరిశుభ్రతతో పాటు రాత్రి వేళల్లో భద్రత మెరుగుపడిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు శివుడు, మోహన్ యాదవ్, మేకల గోపాల్, సింగోటం బాలస్వామి,రాఘవేంద్ర శెట్టి చనమోని నరేష్, బుచ్చన్న, వెంకటస్వామి, నరసింహ, వేణు, మార్కం మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 15 నుంచి 22 వరకు సింగోటం బ్రహ్మోత్సవాలు





**కొల్లాపూర్ జనవరి 13 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండలంలోని సింగోటం గ్రామంలో లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు ఈనెల 15 నుంచి 22 వరకు నిర్వహిస్తారు రంగ రంగ వైభవంగా ఏర్పాట్లు కొనసాగుతున్నారు ఇక్కడ స్వయంగా లింగ రూపంలో లక్ష్మీనరసింహస్వామి విగ్రహం ఉండటంతో ఇక్కడికి వచ్చే భక్తులకు చాలా నమ్మకాలతో స్వామివారిని వేడుకుంటారు. రాయలసీమ ప్రాంతం ప్రజలు ఎక్కువగా సింగోటం లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వస్తారు అనంతరం 2007 సంవత్సరం జనవరి 7వ తేదీన రాయలసీమ ప్రాంతం నుండి 68 మంది పడవ ప్రయాణంలో వస్తుండగా పడవ మునిగి జల సమాధి అయిన సంఘటన నేటికి 19 సంవత్సరాలు పూర్తి కావొస్తుంది అయినా నాటి నుండి నేటి వరకు వంతెన నిర్మాణం కొరకు రెండు రాష్ట్రాల ప్రజలు ఎదురుచూపులు, పెంట్లవెల్లి మండలం మంచాలకట్ట గ్రామం దగ్గర పడవ రాయలసీమ ప్రాంతానికి తెలంగాణ ప్రాంతానికి రాకపోకలు నడుస్తుంటాయి. ఇక్కడ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం పేరు ప్రతిష్టలుగా ఉన్న లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి రాయలసీమ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారు. అప్పటి ముఖ్యమంత్రి దిగువంత వైయస్ రాజశేఖర్ రెడ్డి రెండు రాష్ట్రాల మధ్యన వంతెన చేపట్టేందుకు బడ్జెట్. రూ. 149.40 కోట్ల నిధులు మంజూరు చేశారు కానీ ఇక్కడ పనులు జరగలేదు మళ్లీ 2011/2012 వార్షిక బడ్జెట్లో మరోసారి ప్రభుత్వము. రూ.112 కోట్లు నిధులు ప్రభుత్వం మంజూరు చేసిన నాటి నుండి నేటి వరకు వందన పూర్తి కాలేదని రెండు రాష్ట్రాల ప్రజలు ఎదురుచూపులు మళ్లీ స్వామి వారిని దర్శించుకోవడానికి యదాస్థితి గానే ఉంది అని రెండు రాష్ట్రాల ప్రజలు భయంగానులతో స్వామి దర్శనం కొరకు నేడు ప్రయాణం. కేంద్ర ప్రభుత్వం సహకారంతో రోడ్డు భవనాల శాఖ మంత్రి నితిన్ గట్కరి సహకారంతో నాగర్కర్నూల్ జిల్లా కల్వకుర్తి నుంచి కర్నూల్ జిల్లా కరివేనా వరకు జాతీయ రహదారి మంజూరు చేయడంతో పాటు కృష్ణా నదిపై ఐకాన్ కేబుల్ వంతెన బ్రిడ్జి నిర్మాణానికి 2.000 కోట్ల నిధులు మంజూరు తో శ్రీకారం చుట్టారు. రాయలసీమ భక్తులు లక్ష్మీనరసింహస్వామి దర్శనం కొరకు ఇంకా ఎన్ని రోజులు కష్టాలు అని రెండు రాష్ట్రాల ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.అనంతరం ఇక్కడ వెలిసిన లక్ష్మి నరసింహ స్వామికి లింగ రూపంలో పేరు పొందింది, భువనగిరి జిల్లా యాదాద్రి నరసింహస్వామి దేవాలయము మొదటిది. రెండవది సింగోటం లక్ష్మీనరసింహస్వామి దేవాలయం. ఇలా తెలంగాణ రాష్ట్రంలో రెండు లక్షల నరసింహ స్వామి దేవస్థానం లకు పురాణాలు చరిత్ర ఉన్నది అని చెబుతున్నాయి. ఈ దేవాలయాన్ని 13వ శతాబ్దంలో జటాప్రోల్ సంస్థానం రాజు సురభి నరసింహుగా భూపాలుడు నిర్మించినట్లు చరిత్ర చెబుతున్నది. గతంలో లక్ష్మీనరసింహస్వామి వారికి ఎండ తగలకుండా రాళ్లతో చిన్న గర్భగుడిని నిర్మించారు నేటికి ఆ గర్భగుడిలోనే స్వామి వారు తుల రూపంలో భక్తులకు దర్శనం ఇస్తారు ఆలయం పక్కనే దక్షణం వైపు శివకేశవులకు బేధం లేదన్నట్లుగా శివాలయం మరియు వినాయక స్వామి ఆలయాలు నిర్మించి విగ్రహాలను ప్రతిష్టించారు ఆలయాల ముందు స్వామి వారి కోనేరు ఉండగా ఉత్తరం దిశన శ్రీవారి సముద్రం కొల్లాపూర్ సంస్థానా రాజులు నిర్మించారు. ఆలయానికి అర కిలో మీటర్ దూరంలో తూర్పు దిశలో రత్నగిరి కొండలపైన రత్నలక్ష్మి అమ్మవారి దేవాలయం విగ్రహాన్ని ఆవిష్కరించారు సంక్రాంతి పండుగ పురస్కరించుకొని లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా భక్తులు స్వామివారి కోనేరులో నాన్న మాచరించి తడి బట్టలతోనే స్వామివారిని



దర్శించుకుని తమ మొక్కుబడును చెల్లించుకుంటున్న రాయలసీమ రాష్ట్రాల ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రజలు. స్వామివారికి ఉత్సవాలు వారం రోజులపాటు జరిగేయిఈ బ్రహ్మోత్సవాలకు రెండు రాష్ట్రాల నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. అనంతరం మదన గోపాల మహోత్సవంలో సింగోటం లక్ష్మీనరసింహస్వామి స్థల పురాణముగా ప్రసిద్ధి చెందినది జమానాలో సింగోటం గ్రామ సమీపంలో అగ్రహారం ప్రాంతంలో నాగలితో అరక పొలం దున్నుతుండగా ఒక శిల నాగలికి అడ్డు తగులుతూ రైతు పనులకు అంతరాయం కలిగించింది ప్రతిరోజు రైతు నిత్యం పొలం దున్నుతుంటే అదేవిధంగా రైతులు అంతరాయం కలిగిస్తుంటే అయినా రైతు పట్టించుకోకుండా పని చేసుకుని పోయేవాడు అనంతరం మళ్లీ రైతు పొలం దున్నుతుంటే అడ్డు కలిగిన శిలలు గుట్టపై పెట్టి రైతు అరక వెళ్లేవాడు శిలా మరుసటి రోజు తిరిగి యధా స్థానానికి చేరుకొని రైతు పనులకు అడ్డు తగిలేది. అయినా రైతు గమనించకుండా పొలం పనులు చేసుకుంటూ పోయేవారు దేనితో రైతు పొలంలో శిలా రూపంలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి అప్పటి జటప్రోలు సంస్థానం సురభి రాజు సింగమ నాయుడు కలలో కనిపించి రోజు నిద్రలో పలువరిస్తున్నారు అనంతరం రాజు కలలో సింగోటం గ్రామ సమీపంలోని అగ్రహారంలో తూర్పు దిక్కున ఒక రైతు వ్యవసాయ పొలంలో శిలా రూపంలో వెలిశానని రాజుకు కలలో వస్తున్నట్టు వివరిస్తున్న పురాణం మరుసటి రోజు ఈరోజు తెల్లవారుజామున నన్ను పూజలు నిర్వహించి మని సింగమనాయునికి స్వామి కలలు ఆదేశించాడు, అనంతరం పురాణంలో సింగోటం లక్ష్మి నరసింహ స్వామిదేవస్థానం వెలిసినట్టు చరిత్రలాగా చెబుతున్నాయి.

# మైనర్లు వాహనాలు నడిపితే కఠినమైన చర్యలు తప్పవు

### ఏ ఎస్ ఐ వెంకట్ రెడ్డి గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ





**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాలు వీపనగండ్ల ప్రజలకు గట్టి హెచ్చరికగా నిలిచాయి గ్రామ సర్పంచ్ మీసాల పర్వతమ్మ ఏఎస్ఐ వెంకట్ రెడ్డి సంయుక్తంగా ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. రోడ్డుపై ప్రతి ప్రాణం విలువైనది హెల్మెట్ సీట్ బెల్ట్ లేకుండా వాహనం నడపడం మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం అధిక వేగంతో దూసుకుపోవడం మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం నేరమే కాదు– ప్రాణాలకు ముప్పు అని వారు హెచ్చరించారు 18 సంవత్సరాల లోపు యువతి యువకులు వాహనాలు ఇవ్వడం చట్ట విరుద్ధం మైనర్లు స్టీరింగ్ పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవు అని స్పష్టంగా తెలిపారు ట్రాఫిక్ నియమాలు పాటించి పాదచారులకు దారి ఇచ్చి ప్రమాదాలను నివారించి వీపనగండ్ల ను సురక్షిత గ్రామంగా మార్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి పోలీస్ సిబ్బంది జంపన్న గౌడ్,ఖజా, వార్డు సభ్యులు సుబ్రహ్మణ్యం చారి పెబ్బేటి మహేష్ సుద్దుల తిరుపతయ్య గడ్డమీది ఎల్లయ్య మీసాల రాముడు మీసాల నారాయణ పాల్గొన్నారు

# గ్రామంలో చీకటి తొలగించి వెలుగులు నింపుతున్న సర్పంచ్

**చిన్నంబావి జనవరి 13 (ప్రజాజ్యోతి)**



చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామంలో గత కొన్ని నెలలుగా వీధిలైట్లు వెలుగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గురించిన గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ, లక్ష్మయ్య తక్షణమే స్పందించారు. పనిచేయని పాత వీధిలైట్లను తొలగించి. వాటి స్థానంలో కొత్త వీధిలైట్లు ఏర్పాటు చేయించే కార్యక్రమా న్ని ప్రారంభించారు. సర్పంచ్ స్వయంగా చొరవ తీసుకొని వీధిలైట్లు మరమ్మతులు. కొత్త లైట్లు ఏర్పాటు పనులు పర్యవేక్షిస్తున్నారు దీంతో గ్రామ విధులు తిరిగి వెలుగులతో నిండుతూ ప్రజలకు భద్రత. సౌకర్యం హాలో మెరుగుపడుతొంది రాత్రి వేళల్లో పాములు తేలు ప్రమాదాలు తగ్గుతాయని గ్రామస్తులు వర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ అభివృద్ధి పనులను చేపడుతున్న సర్పంచ్ కేతపాగ జయమ్మ, లక్ష్మయ్య గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నరు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ నరేష్ యాదవ్, వార్డ్ నెంబర్ అన్నలధాసి పురేందర్,కే లక్ష్మయ్య, గడ్డం నరహరి,కే శివ,కే సుధాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది ఎల్లయ్య శ్రీనివాసులు, చిన్న బాలయ్య, తదితరులు పాల్గొన్నారు

# ముగ్గుల పోటీలను తిలకించిన మంత్రి జూపల్లి

**కొల్లాపూర్ జనవరి 13 ప్రజా జ్యోతి**

రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళలల ముగ్గుల పోటీలను తిలకించిన మంత్రి జూపల్లిసంక్రాంతి పండుగ పురస్కరించుకొని కొల్లాపూర్ పట్టణంలో రాజా గారి బంగ్లా ముందు మంగళవారం రోజు నిర్వహించిన ముగ్గుల పోటీలను స్వయంగా మహిళలు అందరూ వేసిన ముగ్గులను చూసి ఎంతో చక్కగా అందంగా ముగ్గులు వేసిన మహిళల ప్రతిభను చూసి అభినందించారు. ఇలాంటి కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహించాలని రత్నగిరి ఫౌండేషన్ వారికి మంత్రిగారు సూచన చేశారు. కార్యక్రమంలో సర్పంచులు మాజీ కౌన్సిలర్లు మాజీ ప్రజాప్రతినిధులు జూపల్లి యువసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

**ఏఎస్ఐ బాలయ్య**

**రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రాణ రక్షణ సాధ్యమవుతుంది:ఖాజీపూర్ సర్పంచ్ యం.సాయప్ప**





నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో ఏఎస్ఐ బాలయ్య ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ బాలయ్య మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి,నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలన్నారు.అధిక వేగంతో వాహనాలు నడపరాదు,మద్యం సేవించి వాహనం నడపడం,మొబైల్ ఫోన్ వినియోగం వంటి నిర్లక్ష్య చర్యల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రోడ్డు భద్రత నియమాలు పాటించడం వల్లే ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సహకరించి రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఖాజీపూర్ సర్పంచ్ యం.సాయప్ప,ఉప సర్పంచ్ బీమమ్మ,సి.చంద్రప్ప,గోవిందు,లాలప్ప, బీములు,బి.కాశప్ప, పి. కృష్ణ, శివకుమార్, గ్రామ యువకులు, పెద్దలు, పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

# ప్రజల విద్యుత్ సమస్యల పరిష్కార బాటలో విద్యుత్ శాఖ అధికారులు.





**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 13( ప్రజా జ్యోతి)**
నారాయణ పేట జిల్లా కేంద్రంలోని సింగార్ బేస్,శ్రీనగర్ కాలనీ,శ్యాసన్ పల్లి రోడ్డులో ప్రజల విద్యుత్ సమస్యలపై విద్యుత్ శాఖామంత్రి భట్టి విక్రమార్క ఆదేశానుసారం జిల్లా విద్యుత్ శాఖ అధికారులు ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.కాలనీలోని ఇంటింటికి తిరిగి విద్యుత్ సరఫరా, ఓల్టేజి తదితర సమస్యలను అడిగితెలుసుకొన్నారు.అదేవిదంగా సరస్వతి నగర్ లో సుమారు 130 ఇళ్లు ఉన్నా విద్యుత్ సదుపాయాలు లేక ఇబ్బందులను ఎదుకొంటున్నామని, కాలనీ లోని అన్ని వీదులకు 45 విద్యుత్ స్తంభాలు అవసరమున్నాయని అధికారులకు వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఏవైనా సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే అక్కడికక్కడే పరిష్కరించే దిశలో ప్రజాబాట కార్యక్రమాని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎస్ ఈ నవీన్ కుమార్,డి ఈ నర్సింగ రావు, ఏ ఈ మహేష్ కుమార్ గౌడ్ లైన్ మెన్లు, జిల్లా విద్యుత్ కాంట్రాక్టు అసోసియేషన్ అధ్యక్షుడు పోలేమోని కృష్ణ కాలనీ వాసులు లక్ష్మీ కాంత్ ,వెంకట్రామరెడ్డి,శివారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నుంచి పోటీచేసేందుకు 84 మంది దరఖాస్తు

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 13( ప్రజా జ్యోతి)**
నారాయణపేట పట్టణ ప్రజలందరికీ మరియు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులందరికీ పేరుపేరునా సంక్రాంతి శుభాకాంక్షలు తో తెలియజేయడమేమనగా త్వరలో జరగబోయే నారాయణపేట పట్టణ మున్సిపాలిటీ ఎన్నికలకు గాను వార్డులలో భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేయుటకు ఇప్పటికీ 84 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగింది రేపు 14వ తేదీ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ కావున పార్టీ నుంచి పోటీ చేయు ఆశావాహులు రేపటి వరకు తమ తమ దరఖాస్తులు సమర్పించగలరని పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలియజేయడం జరుగుతుంది

దాదాపు ప్రతి వార్డుకు 3-4 గురు పార్టీ నుండి పోటీ చేయుటకు ఆసక్తి చూపడం జరుగుతుందని నాయకులు కార్యకర్తలు, ఓటర్లు అందరూ కలిసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని మరియు నారాయణపేట మున్సిపల్ చైర్మన్ గా ఈసారి భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టడానికి పట్టణ ప్రజలు ఆసక్తిగా ఉన్నారు కావున నారాయణపేట భారతీయ జనతా పార్టీ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోబోతుందని ధీమా వ్యక్తం చేస్తూ మరియు వీా ఐఖ అరుణమ్మ గారి నాయకత్వంలో నారాయణపేట పట్టణాన్ని అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని పట్టణ ప్రజలతో పార్టీ పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ కోరడం జరిగింది.



# సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన శ్రీ వాగ్దేవి కళాశాల యాజమాన్యం




**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 13:**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రెండవ రైల్వే గేట్ సమీపంలో ఉన్నటువంటి శ్రీ వాగ్దేవి జూనియర్ కాలేజ్ తరపున 14,15, 16 తేదీలలో సంక్రాంతి పండగ జరుపుకుంటున్న గద్వాల జిల్లా ప్రజలందరికీ మరియు విద్యార్థులందరికీ సంక్రాంతి పండగ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్న కాలేజ్ ప్రిన్సిపాల్ బి.విజయలక్ష్మి కరస్పాండెంట్ బి. మహేందర్ అనంతరం వారు మాట్లాడుతూ.. సంక్రాంతి పంటల పండు గగా,సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలిచే ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం,ఐక్యత,శాంతిని నింపాలని ఆకాంక్షిస్తున్నాం.ఈ పండగ సందర్భంగా విద్యార్థులు విద్యలో మరింత ముందుకు సాగి క్రమశిక్షణతో విలువలతో కూడిన ఉత్తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని శ్రీ వాగ్దేవి కాలేజీ ఆకాంక్షిస్తోంది.తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, విద్యార్థుల సమిష్టి కృషితో సమాజం మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాం.ఈ సంక్రాంతి గద్వాల జిల్లా ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు,కొత్త విజయాలు తీసుకురా వాలని ప్రతి ఇంటా సుఖశాంతులు సమృద్ధి నెలకొనాలని కోరుకుంటూ మరోసారి అందరికీ హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

# పెద్దాపూర్ గ్రామంలో గృహజ్యోతి పత్రాల పంపిణి

**నాగర్ కర్నూల్ : జనవరి 13ప్రజా జ్యోతి**
విద్యుత్ వినియోగదారులతో ప్రత్యక్ష సంబంధాన్నిబలోపేతం చేసేం దుకు,ప్రభుత్వానికి,ప్రజలకువారధిగా విద్యుత్ పంపిణి సంస్థలు వినూత్న కార్యకమాన్ని ఈనెల 13 నుండి చేపట్టింది.ఈకార్యక్రమంలో విద్యుత్ అధికారులు,సిబ్బందివినియోగదారులను నేరుగా కలిసి గృహజ్యోతి విద్యుత్ వినియోగదారులకు ఉప ముఖ్యమంత్రిమల్లు భట్టి విక్రమార్క సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపే లేఖలు పంపిణి చేస్తున్నారు.అందులో భాగంగానే నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలోని శివాలయం ప్రాంగణంలోమంగళవారం లైన్ మెన్ అమరేందర్ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క శుభాకాంక్షలుతెలిపే లేఖలను ఉచిత విద్యుత్ లబ్ధిదారులకు పంపిణిచేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు బాలపీరు,పంచాయతీ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# తాడూరు మండల కేంద్రంలో ఘనంగా రైతు సంబరాలు

## -బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్:జనవరి 13ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ నియోజకవర్గం తాడూరు మండల కేంద్రంలో జరుగుతున్న రైతుసంబరాల్లో భాగంగా మంగళవారం బండ లాగుడు పోటీలను ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఈసంక్రాంతి పండుగ రైతుల పండుగ అని, రైతుల యొక్క శ్రమ ఫలించి ఆనందాన్ని ప్రతిబింబించేదే సంబరాలే సంక్రాతి అనిఅన్నారు.గ్రామీణ క్రీడలు,సాంప్రదాయ కార్యక్రమాలు సంస్కృతికి ప్రతీకలనివీటిని భవిష్యత్ తరాలకు అందించేబాధ్యత అందరిపై ఉందని తెలిపారు.రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని,వ్యవసాయ రంగంఅభివృద్ధికి అనేక పథకాలను అమలు చేస్తూ రైతులను ఆదుకుంటోందన్నారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా రైతుల్లో ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా గ్రామీణ ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,సర్పంచ్ సంధ మల్లయ్య,కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు,స్థానికనాయకులు,రైతులు,యువకులు,పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు

# ఉత్తరాది మఠంలో మంత్రి వాకిటి శ్రీహరి





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 13 (ప్రజా జ్యోతి):**

మఖ్తల్ మండల కేంద్రంలోని బ్రాహ్మణవాడలోని అత్యంత పవిత్రమైన ఉత్తరాది మఠాన్ని మంత్రి వాకిటి శ్రీహరి సందర్శించి మఠం వ్యవస్థాపకులు యోగేష్ చార్యులుచే మంత్రి వేద ఆశీర్వాదం తీసుకున్నారు. ప్రతిరోజు వేదమంత్రాలతో కొనసాగే పవిత్రమైన మఠాని దర్శించు కోవడానికి బ్రాహ్మణులు సైతం ఆసక్తి చూపిస్తుంటారు, మంగళవారం ఉదయం మక్తల్ పట్టణంలోని వివిధ వార్డుల పర్యటనలో భాగంగా స్వాముల ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది వీరి వెనుక మండల. పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

## -రాష్ట్ర వ్యాప్తంగా 10 రోజుల రోడ్డు భద్రతా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు జిల్లా అదనపు ఎస్పీ



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 13:**

జిల్లాలోరాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణ భద్రతను కాపాడాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్, రవాణా,ఆరోగ్య శాఖలు సంయుక్తంగా అరైవ్ అలైవ్ 2026 పేరిట ఈరోజు నుండి రాష్ట్ర స్థాయి 10 రోజుల రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి.గద్వాల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మంగళవారం రోజున ఉండవెల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఉండవెల్లి గ్రామంలో జిల్లా అదనపు ఎస్పీ కె.శంకర్ హాజరై గ్రామీణ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా అరేయ్ ఆలైవ్ ప్రోగ్రాంలో భాగమై గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు.అంతే కాకుండా గద్వాల పట్టణంలోని డీఎస్పీ ఆఫీస్ దగ్గర ఆటో డ్రైవర్లకు,ఇంకా మిగతా వాహన దారులకు,ఈ రెండు ప్రదేశాల్లో ప్రజలకు ఈ రోడ్డు భద్రత నియమాల గురించి క్లుప్తంగా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ..హెల్మెట్ వినియోగం,సీటుబెల్ట్ ప్రాధాన్యత,ఫస్ట్ ఎయిడ్ వినియోగం,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి కూలంకుషంగా వివరించారు.అంతే కాకుండా ప్రమాద బాధిత కుటుంబాలతో పరస్పర చర్చలు,అవగాహన కల్పించి,రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని,ట్రాఫిక్ నిబంధనలు గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని డి.ఎస్పీ మొగిలయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.వైద్యులు సందీప్,నవీన్ లు ఉండవెల్లి, గద్వాల్ టౌన్ కార్యక్రమాలలో పాల్గొని గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతను వివరించారు.ప్రమాదం జరిగిన తొలి గంటలో సరైన వైద్యం అందిస్తే ప్రాణాలు కాపాడే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమలలో జిల్లా అదనపుఎస్పీ తో పాటు గద్వాల్ డి.ఎస్పి వే. మొగిలయ్య,అలంపూర్ సర్కిల్ ఆఫీసర్ జి రవిబాబు,గద్వాల్ సర్కిల్ ఆఫీసర్ టంగుటూరి శ్రీను, ఉండవెల్లి ఎస్ఐ ఆర్ శేఖర్,గద్వాల్ టౌన్ ఎస్ఐలు కళ్యాణ్ కుమార్,జహంగీర్,సతీష్ రెడ్డి,ట్రాఫిక్ ఆర్ఎస్ఐ బాలచంద్రుడు,పోలీస్ స్టేషన్ సిబ్బంది ట్రాఫిక్ సిబ్బంది, వైద్యాధికారులు, గ్రామాధికారులు, గ్రామస్థులు,ఆటో డ్రైవర్లు,మిగతా వాహన దారులు,ప్రజలు పాల్గొన్నారు.

# గృహ జ్యోతి వినియోగదారులకు సంక్రాంతి శుభాకాంక్షలతో గ్రీటింగ్ కార్డు పంపిణీ



**వెల్దండ (ప్రజా జ్యోతి ) జనవరి 13:**

వెల్దండ మండలం పెద్దాపూర్ లో విద్యుత్ స్తంభాలకు నూతన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనూష కృష్ణ, ఉపసర్పంచ్ చెన్నోజు ప్రసాద్ గృహ జ్యోతి వినియోదారులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రీటింగ్ కార్డు పంపిణీ చేశారు.

అనంతరం సర్పంచ్ అనూష కృష్ణ మాట్లాడుతూ, గృహ జ్యోతి పథకం అర్హత కలిగిన గృహాలకు గుర్తించి, నెలకు 200 వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్, రమేష్, నిరంజన్, శ్రీధర్ గౌడ్,మమత అనిల్, తిరుపతి, లలితమ్మ మల్లయ్య, అంజయ్య, రజిని జానీ, కరెంటు సిబ్బంది లింగారెడ్డి నాయకులు దుగ్గపురం యాదయ్య, షకీల్ బాబా, కృష్ణయ్య, విజేందర్రెడ్డి, ఆంజనేయులు, సాయిబాబా, కొండల్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్ : జనవరి 13ప్రజా జ్యోతి**

నాగర్కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు దేశీఇటిక్యాల-మంతటి గ్రామాల మధ్య3.5 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా మంజూరు అయిన హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి శంకుస్థాపనచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ బ్రిడ్జి నిర్మాణం ద్వారా రెండు గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారడంతో పాటు,వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు తొలగిపోతాయని,ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మాజీ కౌన్సిలర్ లుఅచ్యుతరెడ్డి,మాజీ సర్పంచ్ కృష్ణా రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు,పార్టీ నాయకులు, పాల్గొన్నారు.



# సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటి విజేతలకు బహుమతులు అందజేత

**వెల్దండ (ప్రజా జ్యోతి) జనవరి 13:**
సంక్రాంతి పండగ సంద ర్భంగా వెల్దండ మండలం తిమ్మినోని పల్లి గ్రామంలో సర్పంచ్ మూడవత్ శారద హరికిషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిలు పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలో పాల్గొని వేసిన రంగురంగుల ముగ్గులు పలువురుని ఆకర్షించాయి. ప్రథమ బహుమతి మాధవి, శిరీషలు అందు కున్నారు. ద్వితీయ బహుమతి పూజిత, అనితలు అందుకున్నారు. తృతీయ బహుమతిని పల్లవి, నికిత లు అందుకున్నారు. ప్రథమ బహుమతి 5000 రూపాయలు ద్వితీయ బహుమతి 3000 రూపాయలు తృతీయ బహుమతి 2000 రూపాయలు ను సర్పంచ్ మూడ వత్ శారద హరికిషన్ నాయక్, మాజీ సర్పంచ్ రామచంద్రా రెడ్డి, ఉపసర్పంచ్ శైలజ శేఖర్ గౌడ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అరుణ, వార్డు సభ్యులు రవీందర్, సోనీ, మౌనిక, లక్ష్మి, శివ రాజ్ తదితరులు పాల్గొన్నారు..



# నేటి నుండి అరైవ్ అలైవ్-2026 ఉద్యమం ప్రారంభం

**ఎస్ఐ.శ్రీకాంత్**

**రాష్ట్ర వ్యాప్తంగా 10 రోజుల రోడ్డు భద్రతా ప్రత్యేక అవగాహన కార్యక్రమం**





**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 13:**
రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణ భద్రతను కాపాడాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ రవాణా,ఆరోగ్య శాఖలు సంయుక్తంగా అరైవ్ అలైవ్ 2026 పేరిట మంగళవారం రోజు నుండి రాష్ట్ర స్థాయి 10 రోజుల రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి.
జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మంగళవారం పూడూరు గ్రామపంచాయతీ ఆఫీస్ దగ్గర గ్రామీణ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా అరేయ్ ఆలైవ్ ప్రోగ్రాంలో భాగమై గ్రామస్థులతో సమావేశం అయినా ఎస్సై శ్రీకాంత్ హాజరై అనంతరం ఎస్సై మాట్లాడుతూ..ప్రజలకు రోడ్డు భద్రత నియమాల గురించి క్లుప్తంగా వివరించారు.హెల్మెట్ వినియోగం,సీటుబెల్ట్ ప్రాధాన్యత,ఫస్ట్ ఎయిడ్ వినియోగం,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి కూలంకుషంగా వివరించారు.అంతే కాకుండా ప్రమాద బాధిత కుటుంబాలతో పరస్పర చర్చలు,అవగాహన కల్పించి,రోడ్డు భద్రత జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని,ట్రాఫిక్ నిబంధనలు గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని ఎస్సై శ్రీకాంత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రమాదం జరిగిన తొలి గంటలో సరైన వైద్యం అందిస్తే ప్రాణాలు కాపాడే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుజ్జన్న,ఉప సర్పంచ్ రామకృష్ణ, గ్రామ కార్యదర్శి కె. ఆంజనేయులు,వార్డ్ మెంబర్లు రఫీ,తిమ్మన్న, సుందర్ రాజ్,గ్రామ పెద్దలు నరేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి,చక్రార్ధర్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి, శ్యాము,సుధాకర్, తిరుపాలు,యాకోబు, బుచ్చన్న,రాజశేఖర్, గ్రామ ప్రజలు యూత్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్

**వెల్లటూర్ గ్రామ జట్టు మొదటి విజేత**

**అమ్మాయిపల్లి గ్రామ జట్టు రెండవ విజేత**

**చిన్నంబావి, జనవరి 13 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలో ఆర్.ఎస్.పీ. ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రెండు రోజుల పాటు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో మండలానికి చెందిన యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సోమ, మంగళవారాల్లో జరిగిన పోటీల్లో ఫైనల్ మ్యాచ్‌లో వెల్లటూర్ గ్రామ జట్టు మొదటి విజేతగా నిలిచింది. రెండోవ విజేత అమ్మాయి పల్లి గ్రామ జట్టు సాధించింది. విజేత జట్టుకు సంక్రాంతి రోజు (జనవరి 15న) అంబేద్కర్ చౌరస్తా వద్ద రూ.10,000 నగదు మరియు షీల్డ్, రెండో బహుమతిగా రూ.5,000 నగదు మరియు షీల్డ్ అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, గోవిందు శ్రీధర్ రెడ్డి పాల్గొని క్రీడలను ప్రారంభించారు. బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పరిమళ ప్రకాష్, కేతపాగ మధు, బొరెల్లి రవికుమార్, గజ్జె ఈదన్న యాదవ్, నిరంజన్ రెడ్డి, రామన్ గౌడు,మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్, చిన్నమరూర్ సర్పంచ్ శంకర్, మాజీ ఉప్ప సర్పంచ్ ఆనంద్, సుధాకర్ రెడ్డి, సంపంగి మద్దిలేటి్, వడెమాన్ రామకృష్ణ, మాజీ సర్పంచ్ చక్రదర్ గౌడ్, వై. స్వామి, తదితరులు పాల్గొన్నారు. యువత పాల్గొన్న ఈ టోర్నమెంట్ క్రీడాభిమానులతో ఉత్సాహభరితంగా సాగింది.



## పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఫోరం కు నూతన సారథ్యం

**- ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా కమిటీ**




**మహబూబ్‌నగర్, జనవరి 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఫోరం నూతన కమిటీ ఎన్నికలు సోమవారం విజయవంతంగా పూర్తయ్యాయని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా పి. లక్ష్మీనారాయణ గౌడ్, కార్యదర్శిగా కృష్ణ, ట్రెజరర్‌గా గఫూర్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను టీపీఎస్సీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సందిళ్ల బలరాం, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి చంద్ర నాయక్, ట్రెజరర్ కృష్ణ మోహన్, జిల్లా ఫోరమ్ అసోసియేట్ అధ్యక్షుడు కృష్ణ నాయక్ పాల్గొన్నారు.అలాగే పంచాయతీ కార్యదర్శులు రవికుమార్, బలరాం, సాయినాథ్, చంద్రశేఖర్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు హాజరై నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడతామని నూతన కమిటీ నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## పూడూర్ నూతన చర్చి మందిర పనులను పరిశీలించిన ఎస్సై



**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 13:**
జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం పూడూరు గ్రామంలో రోడ్డు ప్రమాదాల భద్రత కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం అదే గ్రామంలో నూతన మందిర చర్చి పనుల కొరకు రెండు నెలల క్రితం ఒక టిప్పర్ ఇసుక చర్చికి సహాయం చేసిన గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్ టిప్పర్ ఇసుక సహాయం చేయడంతో గ్రామ పెద్దలు మందిర పనులను పరిశీలించాలని కోరడంతో ఎస్సై నూతన మందిర పనులను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుధాకర్,తిరుపాలు, రాజశేఖర్,వార్డ్ మెంబర్ బిసన,ఏసేపు,యాకోబు, కిరాణం రాజు,శాంతిరాజ్, అశోక్,బిసన్న,ఏసన్న, రాజు,సంఘ పెద్దలు మరియు గ్రామ పెద్దలు నరేందర్ రెడ్డి,మోహన్ రెడ్డి,శ్యాము సుదర్శన్ రెడ్డి,గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో పర్యటించిన మాజీ కౌన్సిలర్

**కొల్లాపూర్ జనవరి 13 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 19 వార్డులో ఇందిరమ్మ ఇల్లు అసంపూర్తిగా ఉండటంతో వాటిని త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు శ్రీదేవి గౌతమ్ గౌడ్ సూచించారు అదేవిధంగా వార్డులో విద్యుత్ సౌకర్యం లేని ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించి విద్యుత్ లైట్లు వీధిలైట్లు సక్రమంగా పడేవిధంగా చూడాలని అధికారులను కోరారు వార్డులోని ప్రతి ఇల్లు తిరిగి వారి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న దృశ్యాలు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం గ్రామంలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నారు.ఇల్లు పక్కా గృహాలను లబ్ధిదారులు సకాలంలో పూర్తి చేసుకుంటే బిల్లు వస్తుందని ఆలస్యం చేసి నిర్లక్ష్యం చేస్తే ఇబ్బందులు పడే అవకాశాలు ఉంటాయని ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని త్వరగా లబ్ధిదారులు అధికారుల పర్యవేక్షణలో వాటిని పూర్తి చేసుకోవాలని శ్రీదేవి గౌతమ్ సూచించారు

